# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 30.05.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,754.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:209

www.vishalabharati.com


## ఎమ్మెల్సీ కవితలో ఆవేదన ఉంది

### తనను కలిసి మాట్లాడే ప్రయత్నం చేస్తాం

- రాజకీయాల్లో ప్రకంపనలు సహజం
- చాలా పార్టీల్లో ఇలాంటి ప్రకంపనలు చూశాం
- బీఆర్ఎస్ మొదటిది కాదు.... చివరిది కాదు
- పార్టీలోని సమస్యలు త్వరలోనే సద్దుమణుగుతాయి
- బోయినపల్లి వినోద్ కుమార్



..మిగతా 2 లో

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం!

## గంపగుత్తగా బీఆర్ఎస్‌ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నం

- బీఆర్ఎస్ స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం
- అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఎలా లీకైంది
- ఆ లీక్ వీరులు ఎవరో తెలియాలి
- కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శలు
- నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర.. కేసీఆర్ మాత్రమే మా నాయకుడు
- కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు, అందులో ఎలాంటి అనుమానం లేదు
- తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ ఎందుకు స్పందించట్లేదు
- ఎంపీగా పోటీచేస్తే పార్టీ నేతలే కుట్ర పూరితంగా ఓడించారు
- కడుపులో బిడ్డతో ఉద్యమంలో సైనికురాలిలా పనిచేశా
- కవిత సంచలన వ్యాఖ్యలు

" బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై కేసీఆర్ కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్బ్యాక్ ఎలా లీకైందని ప్రశ్నించారు. కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మీడియా చిట్చాట్లో సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపించారు. తన తండ్రిని, తన కుటుంబాన్ని వదిలి ఎందుకు వెళ్తానని? ప్రశ్నించారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలన్నారు. తాను ఎవరి నాయకత్వం కింద పనిచేయనని, కేసీఆర్ మాత్రమే తన నాయకుడని చెప్పారు




విశాలభారతి స్టేట్ బ్యూరో:

. దామోదర్ రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో తనకు తెలియదని, వాళ్లు ఎవరికి దగ్గరో తెలుసుకదా అన్ని అన్నారు. కొత్త పార్టీ ఎందుకు? ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలన్న ఆమె, ఎంతోమంది నేతలు వస్తుంటారని, తనకు కేసీఆర్ మాత్రమే నాయకుడని, హీరో అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తన పార్టీ అని, పార్టీ కోసం గట్టిగా పోరాడతానన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు, అందులో ఎలాంటి అనుమానం లేదని ధీమా వ్యక్తం చేశారు. "గంపగుత్తగా బీఆర్ఎస్‌ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు. లీకు వీరులను ఎండగట్టమంటే గ్రీకు వీరుల్లా నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీపై మాట్లాడి కానీ, నాపై దాడి చేస్తే ఎలా?. కాంగ్రెస్‌తో నేను మాట్లాడాను అన్నది శుద్ధ అబద్ధం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తాను. వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్, గౌరవం ఉంటుందని కవిత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అన్నారు. తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ స్పందించలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి, తనపై పోరాడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. దొంగల్ని పట్టుకోమంటే

..మిగతా 2 లో

## ఉగ్రవాద చర్యలను భారత్ సహించదు...

- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి తగిన శాస్తి
- పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం
- దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది
- ఉగ్రవాదం, సామూహిక హత్యలు పాక్ ఆర్మీ రాటుదేలింది.
- ఉగ్రవాద చర్యలను భారత్ ఎప్పటికీ సహించదు.
- తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు
- రాష్ట్రంలో టీఎంసీ శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైంది
- బంగాల్ వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది
- ప్రధాని నరేంద్ర మోదీ



విశాల భారతి, స్టేట్ బ్యూరో:

ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. బంగాల్లోని అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్

..మిగతా 2 లో

## మోడీ ట్రంప్ కి మోకరిల్లారు

### అర్థాంతరంగా యుద్ధం ఆపేశారు

- యుద్ధం ఆపే విషయంలో అఖిలపక్షంతో ఎందుకు చర్చించలేదు
- పాక్ సైన్యం 36 మందిని చంపితే కేంద్రం ఏం చేసింది
- యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలి
- దేశ భద్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతునిచ్చాం
- మేడ్చల్‌లో జైహింద్ ర్యాలీ
- సీఎం రేవంత్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని కొనియాడారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్‌లో నిర్వహించిన జైహింద్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను పొట్టనపెట్టుకున్నారని, సైన్యానికి మద్దతుగా జైహింద్ ర్యాలీలు నిర్వహించాలని ఏఐసీసీ ఆదేశించిందని, ఖర్గే, రాహుల్ ఆదేశాలతో జైహింద్ ర్యాలీ నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇవాళ సీఎంగా మీముందు ఉన్నానంటే అది

..మిగతా 3 లో



## పీవోకే ప్రజలు మనవాళ్లే

- త్వరలోనే భారత్‌లో కలిసిపోయే రోజు వస్తుంది
- పెంచి పోషించిన ఉగ్రవాదం వల్ల పాకిస్థాన్ నష్టం
- ఢిల్లీలో సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న రాజ్‌నాథ్
- ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" సంకల్పానికి కట్టుబడి ఉన్నాం
- రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్

2 లో

## బీజేపీ స్టేట్ ఫైట్ తప్పా స్ట్రీట్ ఫైట్ చేయదు

- బీఆర్ఎస్ విలీనం కోసం వారు ప్రయత్నించవచ్చు
- బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదు
- బీజేపీతో.. బీఆర్ఎస్ విలీనం అనే గాలి వార్తకు సమాధానం చెప్పను
- కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



..మిగతా 2 లో

## లేఖలు, లీకులే కాదు .. ఆధారాలు బయటపెట్టాలి

- కేసీఆర్ హయాంలోని అవినీతిపై కవిత దర్యాప్తు కోరాలి
- దెయ్యాలు ఎవరో కవిత బయటపెట్టాలి
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

..మిగతా 2 లో



## దమ్ముంటే రేపే ఎన్నికలు పెట్టండి

- మోదీకి దీదీ సవాల్
- రాష్ట్ర ప్రజలంతా తమ వైపే ఉన్నారు
- బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం, 30.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



### యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను అరెస్ట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ప్రముఖ తెలుగు ట్రావెల్ యూట్యూబర్ బయ్యా సన్నీ యాదవ్ అరెస్టయ్యాడు. ఎన్ఐఏ అధికారులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. రెండు వారాల క్రితం అతడు బైకుపై పాకిస్తాన్ వెళ్లి వచ్చాడు. ఈ నేపథ్యంలో ఎన్ఐఏ అధికారులు గురువారం అతడ్ని చెన్నై ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేశారు. పాక్ టూరుకు సంబంధించిన వివరాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా బయ్యా సన్నీ యాదవ్‌పై ఇది వరకే కేసు నమోదు అయింది. మార్చి 5వ తేదీన సూర్యాపేట జిల్లా నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో అతడిపై కేసు నమోదు అయింది. పోలీసులు లుకౌట్ సర్క్యులర్ కూడా జారీ చేశారు. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, ఆ సమయంలో అతడు విదేశాల్లో ఉన్నాడు. రెండు వారాల క్రితం ఇండియా వచ్చాడు. ఇండియా నుంచి పాకిస్తాన్‌కు వెళ్లాడు. అక్కడ దాదాపు ఏడు రోజుల పాటు ఉన్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన వీడియోలను తన యూట్యూబ్ ఖాతాలో పోస్టు చేశాడు.

## ఉగ్రవాద చర్యలను భారత్ సహించదు...

తరువాయి భాగం

డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది. బంగాల్ అంతటా వ్యక్తమైన బాధ, ఆగ్రహాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. మీ ఆగ్రహాన్ని నేను గ్రహించగలిగాను. ఉగ్రవాదులు మా సోదరీమణుల నుదుటి నుంచి సిందూరాన్ని తుడిచివేయడానికి ధైర్యం చేశారు. కానీ మన సైనికులు ఆ సిందూర్ శక్తిని వారికి చాటి చెప్పారు. ఈ బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రకటిస్తున్నాను. పాక్ సీమాంతర ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేశాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ప్రపంచానికి చేసింది ఏమీ లేదు. ఉగ్రవాదం, సామూహిక హత్యలు పాక్ ఆర్మీ రాటుదేలింది. బహిరంగ యుద్ధం జరిగినప్పుడల్లా పాక్ ఓటమిని ఎదుర్కొంటోంది. పాక్ ఉగ్రవాదం, హింసకు నిలయంగా ఉంది. ఉగ్రవాద చర్యలను భారత్ ఎప్పటికీ సహించదు. నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి అలాగే బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై మోదీ తీవ్ర విమర్శలను ప్రధాని మోదీ గుప్పించారు. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసను టీఎంసీ సర్కార్ క్రూరత్వం, ఉదాసీనతకు చిహ్నంగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ఆరోపించారు.

బంగాల్లో నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీఎం మమత పేరును పరోక్షంగా ఉద్దేశిస్తూ 'నిర్మమత' సర్కార్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో టీఎంసీ శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని ఆరోపించారు. అలాగే ప్రజల కష్టాలను విస్మరించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటానికి అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. "ప్రస్తుతం బంగాల్ వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసాత్మక సంఘటనలు టీఎంసీ ప్రభుత్వం ప్రజల బాధల పట్ల చూపే క్రూరత్వానికి, ఉదాహరణ. ఇక్కడి ప్రజలు ఇప్పుడు కోర్టు మీద మాత్రమే ఆధారపడుతున్నారు. అందుకే బంగాల్ మొత్తం 'మాకు క్రూరమైన ప్రభుత్వం వద్దు!' అని కోరుకుంటోంది" అని ప్రధాని మోదీ అన్నారు.

**'బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్న టీఎంసీ'**

దేశంలోని ప్రతి పౌరుడు 'వికసిత్ భారత్', అభివృద్ధి చెందిన, సంపన్న భారత్ను సాధించడం కోసం ఐక్యంగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని, గూండాలు స్వేచ్ఛగా తిరగడానికి వీలు కల్పించిందని మండిపడ్డారు. అలాగే తృణమూల్ స్వార్థపూరిత రాజకీయాలు పేద ప్రజలకు వారి హక్కులను దూరం చేస్తున్నాయని విమర్శించారు. బలహీన వర్గాల పట్ల మమత సర్కార్ నిర్లక్ష్యం చూపిందని ఆరోపించారు.

## పివోకే ప్రజలు మనవాళ్లే

- **త్వరలోనే భారత్లో కలిసిపోయే రోజు వస్తుంది**
- **పెంచి పోషించిన ఉగ్రవాదం వల్ల పాకిస్థాన్ నష్టం**
- **ఢిల్లీలో సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న రాజ్‌నాథ్**
- **ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" సంకల్పానికి కట్టుబాడి ఉన్నాం**
- **రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు భారతీయ కుటుంబంలో భాగమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పీవోకే ప్రజలు తిరిగి భారత ప్రధాన స్రవంతిలో కలిసిపోయే రోజు దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌తో లోతైన బంధాన్ని పీవోకే ప్రజలు అనుభూతి చెందుతున్నారన్న రాజ్‌నాథ్, వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. త్వరలో భారత్‌లో కలిసిపోయి గర్వంగా తాము భారతీయులమని చెప్పుకుంటారని వివరించారు. దిల్లీలో సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న రాజ్‌నాథ్ పాకిస్థాన్‌తో భారత్ వ్యవహరించే తీరు మారిందని తెలిపారు. పెంచి పోషించిన ఉగ్రవాదం వల్ల పాకిస్థాన్ ఇప్పుడు భారీ మూల్యం ఎదుర్కొంటోందన్నారు. 'ఉగ్రవాదాన్ని పోషించడం ఖర్చుతో కూడుకున్నది కాదు. అయితే దానికి ఎంత మూల్యం చెల్లించాల్సి వస్తుందో కూడా ఈరోజు పాకిస్థాన్‌కు తెలిసివచ్చింది. ఉగ్రవాదంపై వ్యూహాన్ని, ప్రతిస్పందించే విధానాన్ని భారత్ పునఃరూపకల్పన చేశాం. పాకిస్తాన్‌తో మన సంబంధాలు, చర్చల పరిధిపై కొత్త అంచనాలు వేసుకున్నాము. ఇప్పుడు చర్చలంటూ ఉంటే అది ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశాలపైనే. పీవోకేలోని ప్రజలు మావారే, మా కుటుంబంలోని భాగమే అని నేను నమ్ముతున్నాను. ప్రధాని మోదీ చెబుతున్న "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" సంకల్పానికి కట్టుబడి ఉన్నాము. భౌగోళిక, రాజకీయ కారణాలతో మన నుంచి విడిపోయిన మన సోదరులు కూడా ఏదో ఒక రోజు వారి ఆత్మ చెప్పే మాటలు విని భారతదేశ ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని మాకు పూర్తి నమ్మకం ఉంది.' అని రాజ్నాథ్ సింగ్ తెలిపారు. రక్షణ సామర్థ్యం భారీగా పెరిగింది 'స్వదేశీ ఆయుధ రక్షణ సామర్థ్యం భారీగా పెరిగిందని రక్షణ మంత్రి తెలిపారు. 10 ఏళ్ల క్రితం భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు కేవలం వెయ్యికోట్లే ఉండేవనని అన్నారు. ఇప్పుడు అది రూ.23,500 కోట్లకు పెరిగిందని వెల్లడించారు. భారతదేశ భద్రత కోసం రక్షణ రంగంలో మేకిన్ఇండియా ఎంతో అవసరమని ఇప్పుడు తెలుస్తోందని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ వ్యవస్థలు ప్రదర్శించిన సామర్థ్యం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని చెప్పారు. ప్రస్తుతం ఫైటర్ జెట్‌లను లేదా క్షిపణి వ్యవస్థలను నిర్మించడమే కాకుండా భవిష్యత్ యుద్ధ సాంకేతికతలో కూడా ముందడుగు వేస్తున్నామని వివరించారు.

## మావోయిస్ట్ కీలక నేత హిడ్మా అరెస్ట్

- **హిడ్మా నుంచి ఒక AK-47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 117 డిటోనేటర్లు**
- **భారీగా ఆయుధాలు స్వాధీనం**
- **2007 నుంచి మావోయిస్టు ఉద్యమంలో ఉన్నారు**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కూంబింగ్ నిర్వహించిన బలగాఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. ఉదయం బోయిపరిగుడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెటగుడ గ్రామ సమీపంలోలకు చిక్కిన హిడ్మా మావోయిస్టు నాయకుడు కునియం హిడ్మా అలియాస్ మోహన్‌ను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఉదయం బోయిపరిగుడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెటగుడ గ్రామ సమీపంలో కూంబింగ్ నిర్వహించిన బలగాలకు హిడ్మా చిక్కినట్లు కోరాపుట్ జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ తెలిపారు. హిడ్మా నుంచి ఒక AK47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 117 డిటోనేటర్లు, గన్‌పౌడర్, రేడియో, కత్తిని స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు ఉన్నారన్న కచ్చితమైన సమాచారంతో మే 28 రాత్రి డిస్ట్రిక్ వాలంటరీ ఫోర్స్తో కలిపి ఆపరేషన్ చేపట్టారు జిల్లా పోలీసులు. ఈక్రమంలోనే అడవుల్లోకి వెళ్లగా మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీనికి ప్రతిస్పందనగా పోలీసులు కాల్పులు జరపడంతో నక్సలైట్లు తప్పించుకుని పారిపోగా హిడ్మా బలగాలకు చిక్కాడు. ఛత్తీస్గఢ్ బీజాపుర్కు చెందిన హిడ్మా 2007 నుంచి మావోయిస్టు ఉద్యమంలో ఉన్నట్లు పోలీసులు వివరించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలోని మల్కన్‌గిరి, కోరాపుట్, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, బిజాపూర్‌లో మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. 2020 నుంచి 2023 వరకు పలు ఎన్‌కౌంటర్‌లతోపాటు అనేక హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నట్లు పోలీసులు వివరించారు. తొలుత మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా బలగాలకు చిక్కారు అని ప్రచారం జరిగింది. ఆ తర్వాత పోలీసులు వివరాలు వెల్లడించిన తర్వాత బలగాలకు చిక్కిన హిడ్మా, అగ్రనేత హిడ్మా వేరని స్పష్టమైంది. అగ్రనేత మడివి హిడ్మా ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ 1కు కమాండర్గా ఉన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలి

- **మిల్లర్లు మరియు కాంట్రాక్టర్లపై అధికారులు పర్యవేక్షణ పెంచాలి**
- **ఇందిరమ్మ ఇల్లు పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు ఇవ్వాలి**
- **రైతులకు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండే విధంగా చూడాలి**
- **ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది**
- **వరంగల్ జిల్లాలో సమీక్షా సమావేశం**
- **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కీలక సూచనలు**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:





హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయ పనులు, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇల్లు పథకం, భూభారతి, వరంగల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సమీక్షలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, ఎంపీలు కడియం కావ్య, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, భూక్యా మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు మరియు కాంట్రాక్టర్లపై అధికారులు పర్యవేక్షణ పెంచాలని, జాప్యం లేదా తప్పులేమీ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రైతు ధాన్యం సమయానికి సేకరించబడేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ ఇల్లు పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ పథకం అన్యాయంగా అనర్హులకు చేరనీయకూడదని స్పష్టం చేశారు.వ్యవసాయంపై మాట్లాడుతూ, నకిలీ విత్తనాల లావాదేవీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులను మోసం చేసే అక్రమాలకు అవకాశం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని, రైతులకు యూరియా వంటి ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు..ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస, జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు, రైతుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధిపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించబడ్డాయి. పాలకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నేతలు హరిశ్చందంగా వివరించారు..

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

తరువాయి భాగం

చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని అడిగారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే, కేవలం ఎక్స్‌లో పెట్టి వదిలేస్తే ఎలా? అన్న ఆమె, పార్టీ తమదని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుందన్నారు. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన కింద ఉన్న వారు ఆలోచించుకోవాలని సూచించారు.'నేను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయ్యింది? కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?. లిక్కర్ కేసు వచ్చినప్పుడు రాజీనామా చేస్తా అంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీచేస్తే పార్టీ నేతలే కుట్రపూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. నేను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన తప్ప చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి.' అని కవిత అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించలేదని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని కవిత అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసేలా గోదావరిబనకచర్ల చేపడుతున్నారని ఆరోపించారు. ఎన్డీఏలో ఉన్నందున కేంద్రం ఏమీ అనదని ముందుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డితో భేటీ తర్వాతే చంద్రబాబు గోదావరిబనకచర్ల చేపట్టారని తెలిపారు. అందరూ కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్‌లో తనకు నీతులు చెబుతున్న నాయకులు, స్పందించాలని డిమాండ్ చేశారు. గోదావరిబనకచర్ల అంశం వచ్చినప్పుడు పెద్దఎత్తున కార్యాచరణ చేపట్టాలని అన్నారు. లీకు వీరుడా, లీకు వీరులా తెలియాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. వెన్నుపోటు పొడవడం తన లక్షణం కాదని, నేరుగానే పోరాడతానన్నారు. తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. లేఖలో తాను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుగా ఉందా? అని ప్రశ్నించారు. కడుపులో విషం పెట్టుకొని బయటకు నవ్వుతూ ఉండనన్న ఆమె, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రికి వందల లేఖలు రాశాను తప్పేమిటన్న కవిత, దొంగలను పట్టమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని నిలదీశారు

## దమ్మూంటే రేపే ఎన్నికలు పెట్టండి.

**- మోదీకి దీదీ సవాల్**

**- రాష్ట్ర ప్రజలంతా తమ వైపే ఉన్నారు**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బెంగాల్‌లో అవినీతి, హింస పెరిగిపోయాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ రాష్ట్రాన్ని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి విముక్తి చేయాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఇక్కడి ప్రజలు మార్పు కోసం తీవ్రంగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. అలిపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో మోదీ చేసిన ఈ వ్యాఖ్యలపై తాజాగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తున్న ఈ తరుణంలో మోదీ నుంచి ఇలాంటి కామెంట్స్‌ను తాను అస్సలు ఊహించలేదన్నారు. ఉగ్రవాదంపై పోరులో మనమంతా ఐక్యంగా ఉన్నామని, టెర్రరిజాన్ని సహించబోమని చెప్పేందుకు ఎంపీలు పర్యటిస్తున్నారని.. ఈ సమయంలో మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇదే సమయంలో ప్రధానికి ఆమె ఓ సవాల్ విసిరారు. ఆ చాలెంజ్ ఏంటో ఇప్పుడు చూద్దాం.. బెంగాల్‌లో రేపే అసెంబ్లీ ఎన్నికలు పెట్టాలని ప్రధాని మోదీకి సవాల్ విసిరారు మమతా బెనర్జీ. రాష్ట్ర ప్రజలంతా తమ వైపే ఉన్నారని ఆమె పేర్కొన్నారు. తృణమూల్‌కు డోకా లేదని.. తక్షణం ఎన్నికలు నిర్వహించినా తమదే విజయమని దీదీ స్పష్టం చేశారు. కాగా, అలిపుర్‌దువార్‌లో జరిగిన సభలో మమతా సర్కారుపై తీవ్రంగా మండిపడ్డారు మోదీ. బెంగాల్ ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తోందని.. ముర్షిదాబాద్, మాల్దా అల్లర్లే దీనికి ఉదాహరణ అని అన్నారు. గూండాలకు స్వేచ్ఛ ఇచ్చి ప్రజలపై ఉసిగొల్పారని ప్రధాని ఆరోపించారు. ఇలాగేనా ప్రభుత్వం నడిపేదని దుయ్యబట్టారు. ప్రతి అంశంలో కోర్టులు కలుగజేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. తృణమూల్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని.. ఈ సర్కారు మాకు వద్దని అంటున్నారని పేర్కొన్నారు మోదీ. ఈ వ్యాఖ్యలపై దీదీ పైవిధంగా స్పందించారు. వెంటనే ఎన్నికలు పెట్టాలని ప్రధానికి సవాల్ విసిరారు.

## బీజేపీ స్టేట్ ఫైట్ తప్పా స్ట్రీట్ ఫైట్ చేయదు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చు.. కానీ బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఇవ్వాళ ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని, కవిత కలిసి ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణవాదులంతా కొందరు చనిపోయారని, కొందరు ఇంకెక్కడో ఉన్నారన్నారు. కవిత వద్ద కనీసం ఉద్యమకారుల లిస్ట్ ఉందా? అని ఆయన ప్రశ్నించారు. పక్క రాష్ట్రం ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని, తెలంగాణలో బీజేపీ అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ బీజేపీలో.. ఎందుకు విలీనమవుతుందని, తామెందుకు చేసుకుంటామని ఆయన వ్యాఖ్యానించారు. నక్సలైట్స్ అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి అవలంభించారని విమర్శలు చేశారు. అధికారంలోకి రాక ముందే జైలుకు వెళ్లి కూర రాజన్నను కలిశారని, కేసీఆర్ అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి ఆకాశానికి మధ్య అంత తేడా వచ్చిందన్నారు. ఇటీవల బీఆర్ఎస్ సభలో ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవాచేశారు. ఇదిలా ఉండగా బీజేపీ స్టేట్ ఫైట్ తప్పా స్ట్రీట్ ఫైట్ చేయబోదని ఈటల వ్యాఖ్యానించారు. నీచ రాజకీయాల తాము చేయబోమన్నారు. పదేండ్లలో కేసీఆర్ ను నమ్మి మోసపోయారని, ఆ తరువాత కాంగ్రెస్ ను నమ్మి ప్రజలు మరోసారి మోసపోయారన్నారు. పక్క రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే తెలంగాణ వెలవెలబోతోందని, అప్పుల ఊబిలో నుంచి రాష్ట్రం బయటపడాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఆయన ధీమా వ్యక్తంచేశారు. బీజేపీలో.. బీఆర్ఎస్ విలీనం అనే గాలి వార్తలకు తాను సమాధానం చెప్పబోనని వ్యాఖ్యానించారు. నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్ అయితే.. దాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని విమర్శలు చేశారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతానని, అది సంస్కారమని ఈటల తెలిపారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఒక ఎంపీగా, మాజీ ఆర్థిక మంత్రిగా హాజరవుతానని స్పష్టంచేశారు.

## లేఖలు, లీకులే కాదు .. ఆధారాలు బయటపెట్టాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ గురించి వాస్తవాలు చెప్పాలని అనుకుంటే లేఖలు, లీకులు కాదని.. అందుకు అవసరమైన ఆధారాలు కవిత బయటపెట్టాలని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో పదేళ్లలో జరిగిన అవినీతిపై కవిత దర్యాప్తు కోరాలని అన్నారు. గురువారం ఢిల్లీలో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దెయ్యాలు ఎవరో కవిత బయటపెట్టాలని.. దర్యాప్తు కోరాలని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని తమ నేతలు మొదటి నుంచి చెబుతునే ఉన్నారని గుర్తు చేశారు. ఈరోజు కవిత వ్యాఖ్యలు దాన్ని నిజం చేశాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి కవిత అవసరం లేదని.. తమకు సమర్థమైన నాయకత్వం ఉందని.. తమ పార్టీలోకి కొత్త వాళ్లు అవసరం లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
30.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ నాయకులు

**విశాలభారతి,ఎల్కతుర్తి :**

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో ముష్కే స్వరూప భర్త ముస్కే కుమారస్వామి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 30.000 వేల రూపాయల మంజూరైన చెక్కును గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యం లో పంపిణీ చేశారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ. నిరుపేద లకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సాయం అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉప సర్పంచ్ తంగేళ్ల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రావుల గుండయ్య, రావుల కుమారస్వామి,బండి సుధాకర్, కుక్కల రాయమల్లు, సోనబోయిన కొమురయ్య, పైడిపల్లి కృష్ణం రాజు, ఆరెపల్లి ప్రభాకర్, పైడిపల్లి రాములు, వేముల జ్ఞానేశ్వర్, ఆరెపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఇందిరమ్మ హౌసింగ్ పంపిణీ కార్యక్రమం

- ముల్కనూరు శ్రీ గార్డెన్స్

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలో ఇందిరమ్మ హౌసింగ్ దస్తావేజుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ముల్కనూర్ శ్రీ గార్డెన్ లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ అనుబంధ శాఖల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.



# చిన్నారులను ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**మునుగోడు,విశాలభారతి:**

మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కుంభం దయాకర్ రెడ్డి వాణి దంపతుల కుమారుడు కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం స్థానిక మండల కేంద్రంలోని స్థానిక పి.ఆర్.ఆర్ గార్డెన్ లో గురువారం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్,విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ , జాజుల ప్రభాకర్,వీరమల్ల కార్తీక్,వీరమల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితలో ఆవేదన ఉంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అగ్రనేతల పై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే కవిత వ్యాఖ్యలకు గానూ షోకాజ్ నోటీసులు ఇచ్చారనే ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంపై మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత బోయినపల్లి వినోద్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడిన విషయంలో కవితకు షోకాజ్ నోటీసు ఎలా ఇస్తామని ప్రశ్నించారు. కవితను కలిసి మాట్లాడే ప్రయత్నం చేస్తామని అన్నారు బోయినపల్లి వినోద్ కుమార్. రాజకీయాల్లో ప్రకంపనలు సహజమని బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. చాలా పార్టీల్లో ఇలాంటి ప్రకంపనలు చూశామని అన్నారు. తమ పార్టీ మొదటిది కాదని.. చివరిది కాదని చెప్పుకొచ్చారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడారు. పార్లమెంట్ లో కరుణానిధి, అళగిరి, కనిమొళి ఫ్యామిలీల రాజకీయాలు చూశామని అన్నారు. ఎమ్మెల్సీ కవితలో అంత ఆవేదన ఉన్న విషయం ఇప్పుడే చూశానని చెప్పారు. పార్టీలోని సమస్యలు త్వరలోనే ఖచ్చితంగా సద్దుమణుగుతాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గతంలో టీడీపీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలతో కలిసి పనిచేసిందని గుర్తుచేశారు.

# సాంకేతిక అభివృద్ధికి కేరాఫ్ శ్రీధర్ బాబు

- మంత్రి జన్మదినం సందర్భంగా క్రిస్టల్ సాల్ట్ ఏఐ చిత్రం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సాంకేతిక అభివృద్ధికి కేరాఫ్ అని హైదరాబాద్ హిమాయత్ నగర్ కు చెందిన మాచనపల్లి శ్రీధర్ అనే అభిమాని కొనియాడారు. శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా క్రిస్టల్ సాల్ట్ సాయంతో ఏఐ చిత్రాన్ని రూపొందించారు. కాగా ఈ చిత్రం పలువురిని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో మంత్రి శ్రీధర్ బాబు శాఖలతో పాటు తెలంగాణ సాంకేతిక అభివృద్ధికి చిహ్నంగా రూపొందించడం పలువురిని అబ్బురపరుస్తోంది.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**విశాలభారతి,వేలేరు:**



వేలేరు మండలం (భీమదేవరపల్లి) ఎర్రబెల్లి గ్రామంలో గురువారం ముఖ్యమంత్రి సహాయక నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి లబ్ధిదారులకు ఆర్థిక సాయాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బలాస్టి రఘు జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కంకటి విజయ, రేణ అరుణ, దొమ్మటి రవి లకు వేరు వేరుగా రూ.60,000 చొప్పున చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా హాజరయ్యారు. లబ్ధిదారులు సీఎం సహాయ నిధికి కృతజ్ఞతలు తెలిపారు.





# మైసమ్మ తల్లి సేవలో ప్రసాద్ రెడ్డి

- జాతర ఉత్సవాలకు రూ. 50 వేలు విరాళం అందజేత
- ఉత్సవాలు విజయవంతం చేయండి

**జహీరాబాద్- విశాల భారతి:**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఈ నెల 31, జూన్ 1, 2 తేదీలలో వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా,పారిశ్రామికవేత్త, జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి గురువారం ఆలయ కమిటీ పిలుపు మేరకు మైసమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతర మహోత్సవాల నిర్వహణకు తన వంతు సహకారంగా రూ. 50 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీ మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని భక్తులకు ఆలయ కమిటీ సభ్యులకు ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.అదేవిదంగా ఆలయలో మిగిలి వున్నా పనులకు తాను సహకారిస్తానని అన్నారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాంచంద్ర రెడ్డి, బోయిని గోపాల్, ఊరడి నర్సిములు, రాజు తదితరులు పాల్గొన్నారు.





# మోడీ ట్రంప్ కి మోకరిల్లారు

**తరువాయి భాగం**

మల్కాజ్‌గిరి ప్రజల చలవేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు ఇచ్చామని, ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నెక్లెస్ రోడ్డులో ర్యాలీ చేశాని తెలిపారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని మోదీకి మద్దతు తెలిపామని, 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదని, యుద్ధం ఆపేశారని అన్నారు. ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తు చేశారు. యుద్ధం ఆపే విషయంలో అఖిలపక్షంతో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడని, గతంలో ఇందిరాగాంధీ చైనాను మోకాళ్లపై కూర్చోబెట్టారని అన్నారు. గాల్వాన్‌లో మన కర్నల్ సంతోష్‌ను చైనా పొట్టనపెట్టుకుంటే ఏమీ చేయలేకపోయామని, 1971లో అమెరికా అండతో పాకిస్థాన్ మనపై యుద్ధానికి వచ్చిందని, అమెరికా అధ్యక్షుడు యుద్ధం ఆపాలని ఇందిరను బెదిరించారని, ఆ బెదిరింపులకు లొంగలేదని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ పాక్‌ను ఓడించి ఆ దేశాన్నే రెండు ముక్కలు చేశారని అన్నారు. యుద్ధంలో పాక్ సైన్యం 36 మందిని చంపితే కేంద్రం ఏం చేసిందని సీఎం ప్రశ్నించారు. ట్రంప్ బెదిరిస్తే మోదీ యుద్ధం ఆపేశారని ఆరోపించారు. మేము మోదీకి వీరతిలకం దిద్ది పంపితే ఆయన యుద్ధం మధ్యలో ఆపేశారని, ట్రంప్ బెదిరించినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలిచి మాట్లాడలేదని అడిగారు. యుద్ధ విరమణతో 140 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల ముందు తాకట్టు పెట్టారని, పీవోకేని లాక్కోమన్నామని, బలూచిస్థాన్‌ను విడగొట్టమన్నామని అన్నారు. పాక్ నుంచి బలూచిస్థాన్‌ను విడగొట్టే ధైర్యం లేదని, యుద్ధంలో పాకిస్థాన్ ఎన్ని రఫేల్ విమానాలను కూల్చిందో లెక్క చెప్పాలని ప్రశ్నించారు. వేల కోట్ల కాంట్రాక్టులు కావాల్సిన వాళ్లకు ఇచ్చుకున్నారని అన్నారు. రఫేల్ యుద్ధ విమానాలు ఎందుకు నేలకూలాయో చెప్పాలని అన్నారు. సైనికుల ఆత్మస్థైర్యాన్ని బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని తెలిపారు.

సైనికులకు అండగా నిలిచేందుకే జైహింద్ ర్యాలీ చేశామని అన్నారు. సొంత ఇళ్లు లేని నాయకుడు రాహుల్‌గాంధీ అని, మోదీ కాలం చెల్లిన రూపాయి.. రద్దయిన వెయ్యి నోటు అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరమని, రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పాక్‌ను రెండు ముక్కలు చేసేవారని అన్నారు. రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పీవోకేను లాక్కొనేవారని, మనమందరం కలిసి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ యుద్ధంలో దేశాన్ని గెలిపించరని, రాహుల్ ప్రధాని అయితేనే పాక్, చైనాను ఓడించగలమని అన్నారు.

**యుద్ధం అంటే ధైర్యం..**

పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిల పక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా? అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

# ప్యాకేజీ కుదిరితే మా వాళ్లే బీఆర్ఎస్‌లో చేరుతారు

- ఆఫ్ ద రికార్డులో కవిత మాట్లాడింది..నిజమే
- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీజేపీ గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సొంత పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ద రికార్డులో ఎమ్మెల్సీ కవిత మాట్లాడింది నిజమేనని తాను నమ్ముతున్నానని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరికితే తమ పార్టీ పెద్ద నేతలు కూడా బీఆర్ఎస్తో కలిసిపోతారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఏ బీజేపీ అభ్యర్థి ఎక్కడి నుంచి నిలబడాలనేది వాళ్లే నిర్ణయిస్తారని అన్నారు. గతంలో ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడో రావాలని, ఇప్పటి వరకు ఎందుకు బీజేపీ గవర్నమెంట్ రాలేదో ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ తమ నేతలు కుమ్మక్కైపోయారని విమర్శించారు. అందువల్లే బీజేపీకి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త, నాయకుడికి ఈ విషయం తెలుసు కానీ ఎవరూ చెబితే వాళ్లు సస్పెండ్ అయిపోతారన్నారు. అందుకోసం కార్యకర్తలు గానీ నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత లేఖ, ఈటల రాజేందర్‌కు నోటీసులపై ఎవ్వరూ నోరు జారొద్దని కిషన్ రెడ్డి హెచ్చరించిన మరుసటి రోజే రాజాసింగ్ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ వర్గాల్లో రాజాసింగ్ వ్యాఖ్యలపై తీవ్ర చర్చ నడుస్తోంది. ఎన్ఐఏ ఆఫీసర్లు అరెస్టు చేసిన టెర్రరిస్టుల వెనుక ఎంఐఎంకు చెందిన అడ్వకేట్ ఉన్నారని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. టెర్రరిస్టులకు ఫిజికల్‌గా, ఫైనాన్షియల్‌గా కూడా ఎంఐఎంనే సపోర్టు చేస్తోందని అన్నారు. ఏపీ, తెలంగాణలో ఇంకెంతమంది సమీర్, సిరాజ్‌లు ఉన్నారో ఇన్వెస్టిగేషన్ చేసే పోలీసులు తేల్చాలని తెలిపారు. టెర్రరిస్టులు టార్గెట్ చేశారో వారికి ఫోన్ చేసి అలర్ట్



చేయాలని అన్నారు. గతంలో గోకుల్ చాట్, సాయిబాబా ఆలయం, లుంబినీ పార్కు వద్ద బాంబు పేలుళ్లకు బలైంది పేద ప్రజలనేనని రాజాసింగ్ తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
30.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## పేరూరు గ్రామ బొడ్రాయి నాభి శిల కార్యక్రమం ప్రారంభం



**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధి పేరూరు గ్రామపంచాయతీ గ్రామ దేవత బొడ్రాయి నాభిషేల కార్యక్రమాన్ని ఈరోజు పేరూరు మరియు చిన్న గొల్లగూడెం గ్రామంలో ప్రారంభమైంది. వేద పండితులు గ్రామ ప్రజలతో అగ్ని హోమంతో పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం వేళ సర్వదేవతల విగ్రహాలకు జలాభిషేకం గ్రామ మహిళల మరియు గ్రామ ప్రజల చేత చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం మూడు రోజులు గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట జరుగుతాయి.



### ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన
# వారిపై కఠిన చర్యలు

- **ఎస్సై చలికంటి నరేష్**

**గరిడేపల్లి, విశాలభారతి:**

ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రధాన రహదారిపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమాలను తొలగించారు. ట్రాఫిక్ కు అడ్డంగా నిలిచే వాహనాలను తొలగించి, డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ వయసులో వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని, ఒక్కసారి పట్టుబడితే మోటార్ వాహన చట్టం ప్రకారం 25 సంవత్సరాల వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం సాధ్యం కాదని హెచ్చరించారు. ప్రమాద నివారణ కోసం రోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మోటార్ సైకిల్, ఆటో, కార్లు వంటి వాహనాలు నడుపుతూ నిబంధనలు పాటించని వారిపై ఫైన్ లు విధించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. ఓవర్ స్పీడ్, డ్రైవింగ్లో మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు. రోడ్డు సంకేతాలను పాటించాలి. ఫుట్ పాత్ మీద పార్కింగ్ చేసిన వాహనాలను సీల్ చేస్తాం హెచ్చరించారు. రోడ్డుమీద ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నిబంధనలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ సురేష్ రెడ్డి, యువరాజు, అవినాష్, ప్రశాంత్ కుమార్, గోపయ్య, సురేష్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాకులాగ్ సీట్లలో ప్రవేశమునకు ధరఖాస్తులు

**మణుగూరు, విశాలభారతి:**



202526 విద్యాసంవత్సరమునకు గాను తెలంగాణ గిరిజన సంక్షేమ మిని గురుకులం బాలికల విద్యాలయములో 1, 2, 5వ తరగతిలో మిగిలిన బ్యాకులాగ్ సీట్లలో ప్రవేశమునకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మిని గురుకులం బాలికల విద్యాలయము, పినపాక మండలంలో 1వ తరగతిలో ప్రవేశాలకు మరియు 2వ తరగతి, 5వ తరగతులలో మిగిలిన బ్యాకులాగ్ సీట్ల ప్రవేశమునకు అర్హత కల్గిన స్థానిక గిరిజన పినపాక మండలం విద్యార్థినులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుననిn మరియు స్థానిక మండల విద్యార్థినులు లేని యెడల సమీప మండలాల విద్యార్థినులకు ప్రవేశమునకు రెండవ ప్రాధాన్యత ఇవ్వబడునని ఆయన అన్నారు. అర్హత గల విద్యార్థినులు వారి యొక్క ధరఖాస్తును ప్రధానోపాధ్యాయురాలు, మిని గురుకులం, పినపాక నందు ఈనెల 30వ తేదీ నుండి వచ్చే నెల ఆరవ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించాలని, దరఖాస్తులు చేయడానికి అభ్యర్థి రెండు పాసు పోటో, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డ్. పుట్టిన తేది మరియు మొబైల్ నెంబరును పొందుపరచాలని ఆయన అన్నారు. 1 వ తరగతిలో 30, 2 వ తరగతిలో 01, 5 వ తరగతిలో 08.మొత్తం ఖాళీలు 39 ఉన్నాయని దీనికి సంబంధించిన ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయుట జరుగునని, ఇట్టి పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం నందు (CBSE) సిలబస్ లో విద్యా బోధన కలదని, ఒకటవ తరగతిలో ప్రవేశం పొందగోరు విద్యార్థినిల వయస్సు ఆరు సంవత్సరాలు ఉండాలని,ఇతర వివరముల కొరకు 9701495907, 7702652708 ఫోన్ నెంబర్లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- **జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం**
- **సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష**

**పటాన్ చెరు,విశాలభారతి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పథకాల అమలుపై ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ సొంతింటి కలలు సాకారం చేయడమే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. నియోజకవర్గం వ్యక్తంగా 3500 ఇల్లు మంజూరు కాగా.. మొదటి విడతలో 1032 లబ్ధిదారులకు నిధుల మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. నేటి నుండి నియోజకవర్గంగా లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. శుక్రవారం పటాన్చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇల్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికీ 50 వేల నుండి నాలుగు లక్షల రూపాయల రుణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. జూన్ రెండున 50 వేల మరియు లక్ష రూపాయల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులందరికీ మంజూరు పత్రాలు అందజేయబోతున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ చౌటుప్పల్ బస్టాండ్ సమీపంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకే అమ్ముకోవాలని సూచించారు. మరొకసారి మోడీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం అధ్యక్షులు కైరం కొండ అశోక్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,రమనగోని శంకర్,గుజ్జుల సురేందర్ రెడ్డి,చినుకుని మల్లేష్ యాదవ్ ఆలె చిరంజీవి ఉడుగు వెంకటేశం గౌడ్ రీక్కల సుధాకర్ రెడ్డి కట్ట కృష్ణ పబ్బతి శేఖర్ గౌడ్, దిండు భాస్కర్ తోకల సాయి బుడ్డ సురేష్ బర్మా నాగరాణి, కాసుల వెంకటేశం, వనం ధనంజయ, కడారి ఐలయ్య,పబ్బు వంశీ గౌడ్, అల్మాస్పేట గౌతం,అమృతం, దశరథ,కడవేరు పాండు,పాలెం అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పేట పోలీస్ స్టేషన్ సందర్శన

**నారాయణపేట, విశాలభారతి:**

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రెటరీ శ్రీ విద్యానాయక్ ఆదేశానుసారం గురువారం లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ ఎల్ ఎస్ యు సి కమిటీ మెంబర్స్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించడం జరిగింది.అట్టి కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీ వెంకటేశ్వర్లుతో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మరియు కమిటీ మెంబర్లైన పార లీగల్ వాలంటీర్స్ లడ్డి ఆశప్ప,బాలరాజ్,రూపిక, సత్య సుకన్య,జ్యోతి పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో బాల్య వివాహాల గురించి బాల కార్మికుల స్థితిగతుల గురించి అనాధ బాలలు వారికి అందించే న్యాయ సలహాలు న్యాయ సహాయం గురించి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో జరిగిన కొన్ని బాల్య వివాహాల గురించి చర్చించి,వాటికి సంబంధించిన పరిష్కార మార్గాల గురించి చర్చించడం జరిగింది.



### బిజెపి పట్టణ నూతన
# కమిటీల ఎన్నిక

**చౌటుప్పల్, విశాలభారతి:**

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షులుగా పాలెం అశోక్ గౌడ్,గోశిక నీరజ నేత,నల్ల శివప్రసాద్ యాదవ్, గుండెబోయిన వేణు యాదవ్,వంగాల రమాకాంత్ గౌడ్ ప్రధాన కార్యదర్శులుగా తోకల సాయికుమార్ ముదిరాజ్,బుడ్డ సురేష్ కార్యదర్శులుగా ముత్యాల పుష్పారెడ్డి,పర్నే గాయత్రీ రెడ్డి,మలిగే రవి రజక,గోపన బోయిన లింగస్వామి యాదవ్ కోశాధికారిగా ఊదరి రంగయ్యని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మలేష్ యాదవ్, బాతరాజు సత్యం,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు,కట్ట కృష్ణ,ఆలె చిరంజీవి,దిండు భాస్కర్ గౌడ్,ఉడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, వనం ధనంజయ,కడారి ఐలయ్య యాదవ్, కడవేరు పాండు, అమృతం దశరథ,పబ్బతి శేఖర్ గౌడ్,పబ్బు వంశీ,కంచర్ల వెంకట్ రెడ్డి,గుండపల్లి వెంకట్ రెడ్డి,పర్నే శేఖర్ రెడ్డి ,ఒరగంటి భాను తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట, విశాలభారతి:**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.ఈ సారి ముందస్తుగానే ముసురు వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు వైద్యశాఖ అధికారులు,వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధుల నివారణకు పంచాయతీరాజ్,వాటర్ సప్లై ,మున్సిపల్,ఎడ్యుకేషన్,సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికకు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గతేడాది జిల్లాలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటిలలో గతేడాది ఎన్ని కేసులు నమోదు అయ్యాయి? ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకున్నారని కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు.వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అలాగే శిథిలావస్థకు చేరిన పెద్ద పెద్ద భవనాలను కూల్చివేసేందుకు యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు.లేనిపక్షంలో మున్సిపల్ అధికారులే వాటిని కూల్చి వేయించాలన్నారు.దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ సీజనల్ వ్యాధుల గురించి,దోమల వల్ల వచ్చే వ్యాధులు,వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా వివరించారు. సమావేశంలో డీఈవో గోవిందరాజులు,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఓ భిక్షపతి,డి ఎల్ పి ఓ సుధాకర్,నారాయణపేట,మక్తల్,మద్దూర్,మున్సిపల్ కమిషనర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యం తరలింపుకు
# వాహనాలను ఏర్పాటు

- **తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్**

**తొర్రూరు, విశాలభారతి:**

కొనుగోలు కేంద్రాలలో కాంటాలు పెట్టి సిద్ధంగా ఉన్న చోటుకు వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని తొర్రూరు తహసిల్దార్ జీ. శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెవెన్యూ సిబ్బంది ఆర్టీవో సిబ్బంది సంయుక్తంగా పాల కేంద్రం దగ్గర తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా తొర్రూరు తహసిల్దార్ మాట్లాడుతూ తొర్రూరు మండలం లోని పలు గ్రామాలలోనీ కొనుగోలు కేంద్రాలలో వాహనాలు కొరత ఉండడంతో పాలకేంద్రం చోట తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి అవసరం ఉన్న కొనుగోలు కేంద్రానికి తరలించి రైతుల ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని అన్నారు. చీకటాయపాలెం, వెలికట్ట, చర్లపాలెం, అమ్మాపురం, గుర్తూరు, గోపల గిరి, నాంచారి మడూర్, హరిపిరాల గ్రామాలకు 15 లారీలు రెండు డీసీఎంలను తరలించి కాంటాలు పెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. పాల కేంద్రం దగ్గర ఆర్టీవో సిబ్బందితో తిష్ట వేసి ఖాళీగా వస్తున్న లారీలు డీసీఎంలను కొనుగోలు కేంద్రాలకు తరలించామని సహకరించిన డీసీఎం లారీ డ్రైవర్లు ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా కాంటాలు పెట్టి సిద్ధంగా ఉండి వాహనాలు లేకపోతే వెంటనే మాకు తెలియజేస్తే వాహనాన్ని అరేంజ్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) బషీర్, రెవెన్యూ సిబ్బంది యశ్వంత్, దూగుంట్ల శ్రీనివాస్, ప్రశాంత్, సుధాకర్, రమేష్, ఆర్టీవో సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ డైరెక్టర్‌గా పూలనాగరాజు నియామకం

**- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్**

**మధుయాష్కి గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన పూల**



**మధుయాష్కి గౌడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాగరాజు ముదిరాజ్**

**ఎల్బీనగర్ ,విశాలభారతి :**

తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయ సమాజ శాస్త్ర పరిశోధక విద్యార్థి, దివ్యాంగుల హక్కుల నేత, సీనియర్ జర్నలిస్టు పూల నాగరాజును తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ ధర్మకర్తగా ప్రభుత్వం నియమించింది. యాదాద్రి జిల్లా, గుండాల మండలం, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నాగరాజు పదవ తరగతి వరకు పూర్వ నల్లగొండ జిల్లాలో విద్యను అభ్యసించినాడు. నగరంలో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కౌన్సిలింగ్ సైకాలజీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సమాజ శాస్త్రంలో పరిశోధన విద్యార్థిగా ఉన్నారు. ప్రీ పిహెచ్డి పాసైనప్పటికీ అనివార్య కారణాల వలన పీహెచ్డీ పూర్తి చేయలేక పోయారు. ప్రస్తుతం చంపాపేట్, సాయిరాం నగర్ కాలనీలో ఉంటున్న నాగరాజు గత 20 సంవత్సరాలుగా వివిధ దినపత్రికలలో పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అదే విధంగా దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేయాలని పలు దివ్యాంగుల సంఘాలతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమకారునికి ఆలయ ధర్మకర్తగా అవకాశం రావడం హర్షనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయ ధర్మకర్తగా అవకాశం కల్పించిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడు కు నాగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చంపాపేటలో ఉన్న కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ ధర్మకర్త కమిటీలో స్థానం కోసం అనేకమంది పోటీ పడ్డప్పటికీ మధుయాస్కి గౌడ్ తనను గుర్తించి పదవి అప్పచెప్పారని తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడుకు,సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి సీతక్కల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఫలాలు పల్లె ప్రాంతాలకు సక్రమంగా అందాలి

- ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది
- మంత్రి ధనసరి సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,



**మణుగూరు, విశాలభారతి:**

ఇందిరమ్మ అమృతం పథకం కింద అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల కోసం పోషకాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అని మంత్రి ధనసరి సీతక్క (అనసూయ) అన్నారు. వారి ఆధ్వర్యంలో గురువారం నాడు కొత్తగూడెం ప్రెస్ క్లబ్ లో ఇందిరమ్మ అమృతం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, భద్రాచలం ఐటిడీఏ పిఓ,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సాగులో కృత్రిమ మేధస్సు రైతుకు సహాయపడేనా?

- విజ్ఞానం విత్తనంగా మారిన కాలంలో రైతు విజేతగా నిలవగలడా?
- వ్యవసాయంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రైతుకు నూతన దిక్సూచి



మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం మూల స్తంభం. ఇది కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా మారింది. అయినప్పటికీ, వ్యవసాయం ఇప్పటికీ ఆశలతో నిండిన జూదంలా మిగిలిపోయింది. అతివృష్టి, అనావృష్టి ,మారిన వాతావరణ పరిస్థితులు, ధరల అస్థిరత, నాణ్యమైన విత్తనాలు లేకపోవడం, మార్కెట్ సమాచారం కొరత వంటి అనేక సమస్యలు రైతు భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి.

ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ - ఏ ఐ) రూపంలో కొత్త ఆశాకిరణం వ్యవసాయ రంగంలో కనిపిస్తోంది. ఇది రైతుకు , అనుభవ జ్ఞానం, ఆధునిక విజ్ఞానం సమన్వయంతో ముందడుగు వేయడానికి దోహద పడుతోంది.

**ఎందుకు అవసరం కృత్రిమ మేధస్సు వ్యవసాయానికి ?**

**ఈ రోజుల్లో రైతు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:**

వాతావరణ మార్పుల వల్ల పంట నష్టాలు
అధిక పెట్టుబడి ఖర్చులు
అనిశ్చితమైన మార్కెట్ పరిస్థితులు
పంటలపై ముందస్తు సమాచారం, సలహాల లేమి వంటి ప్రధాన సమస్యలు రైతులు సాగులో ఎదుర్కొంటున్నారు

ఈ సవాళ్లను ఎదుర్కొనే ప్రయత్నంలో సాంకేతికత. కృత్రిమ మేధస్సు రైతుకు ఎంతో దోహదపడుతాయి

- భవిష్యత్తు వాతావరణ అంచనాలు
- మట్టిలో పోషకాల విశ్లేషణ
- తెగుళ్లు, వ్యాధుల గుర్తింపు
- పంటల ఆరోగ్యం పర్యవేక్షణ
- నీటి యాజమాన్యం
- మార్కెట్ ధరల విశ్లేషణ

ఇవన్నీ కచ్చితత్వంతో రైతుకు ముందస్తుగానే సులభంగా, చేరవేసే పరిస్థితిని ఏ ఐ కల్పిస్తుంది

ఏ ఐ వ్యవసాయానికి తోడ్పడుతున్న ముఖ్య రంగాలు

**■ వాతావరణ విశ్లేషణ**

ఏ ఇ ఆధారిత పరికరాలు వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణంలోని తేమ, లాంటి ఎన్నో అంశాలను శాస్త్రీయంగా అంచనా వేస్తాయి. దీని ద్వారా:
సాగు కాలాన్ని నిర్ణయించటం
నీటి నిర్వహణలో ముందస్తు చర్యలు
విపత్కర వాతావరణానికి ముందుగానే తగిన ఏర్పాట్లు

**■ మట్టి విశ్లేషణ**

స్మార్ట్ సెన్సార్లు, ఏ ఐ పద్ధతుల ద్వారా మట్టిలో పోషకాల స్థాయిని గుర్తించి, దానికి అనుగుణంగా పంట ఎంపిక చేయడం ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చు, పెట్టుబడులు తగ్గించుకోవచ్చు

**■ పురుగులు, తెగుళ్ల గుర్తింపు**

ఏ ఐ ఆధారిత మొబైల్ యాప్‌లు (ఉదా: ప్లాంటెక్స్) మొక్కల ఫోటోను విశ్లేషించి తెగుళ్ళ, వ్యాధులపై తక్షణ సమాచారాన్ని అందిస్తాయి, తద్వారా త్వరితగతిన నివారణ చర్యలు చేపట్టవచ్చు

**■ పంటల ఆరోగ్యం విశ్లేషణ**

డ్రోన్ల ద్వారా తీసిన చిత్రాలను ఏ ఐ విశ్లేషించి మొక్కల నీటి అవసరం, పోషక లోపాలు గుర్తించి, సరైన పరిష్కారాలు అందిస్తుంది.

**■ మార్కెట్ ధరల అంచనాలు**

గతపు ధరల డేటా ఆధారంగా ఏ ఐ భవిష్యత్తులో వచ్చే ధరలపై అంచనాలను చూపిస్తుంది. ఇది రైతుకు ముందస్తుగా మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించడంలో తోడ్పడుతుంది. అలాగే ఏ పంట వేస్తే మంచి ధరలు పొందవచ్చో ముందుగానే తెలుసుకోవచ్చు

భారతదేశంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఏ ఐ సేవలు

క్రాపిన్, ఫసల్, దేహత్, అగ్రి నెక్స్ట్ లాంటి కొన్ని దేశీయ సంస్థలు ఏ ఐ ఆధారిత వ్యవసాయ సేవలను ఇప్పటికే రైతులకు అందిస్తున్నాయి.

ఇస్రో ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పంటల పర్యవేక్షణ

గూగుల్ ఎర్త్ ఇంజన్, ఐ బి యం వాట్సన్ లాంటి అంతర్జాతీయ టెక్నాలజీలు వ్యవసాయ రంగంలో వినియోగంలో ఉన్నాయి.

బెంగళూరులోని సంస్థ అభివృద్ధి చేసిన 'కిసాన్ జిపిటీ' దేశీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర పథకాలపై పూర్తి సమాచారం అందిస్తోంది.

**ఏ ఐ వల్ల రైతుకు కొన్ని లాభాల :**

- దిగుబడుల పెరుగుదల - సరైన సమాచారం ద్వారా ముందస్తు జాగ్రత్తలతో సాగులో అధిక దిగుబడులు పొందవచ్చు
- రసాయన వినియోగం తగ్గింపు - అవసరమైన సమయంలో అవసరమైన చోట మాత్రమే అగ్రి ఇన్పుట్స్ ఉపయోగించడం వలన పెట్టుబడి తగ్గించుకోవచ్చు
- పంట నష్ట నివారణ - వాతావరణ హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ముందుగానే పంట నష్ట నివారణ చర్యలు చేపట్టవచ్చు
- ఆర్థిక భద్రత - మార్కెట్ ధరల అవగాహన
- పరిసరాల రక్షణ - మట్టి, నీరు, జీవ వైవిధ్యం పరిరక్షణ చేపట్టవచ్చు

కొత్త వంగడాల సృష్టిలో ఏ ఐ పాత్ర

వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పెరుగుతున్నాయి. వీటిని తట్టుకోగల బలమైన వంగడాల అవసరం పెరిగింది. జనరేటివ్ ఏ ఐ సాయంతో:
కొత్త వంగడాల డిజైన్ వేగంగా చేయడం
అధిక దిగుబడులు, వ్యాధుల నిరోధకత కలిగిన రకాలను అభివృద్ధి చేయడం
జన్యు సమాచారం ఆధారంగా తగిన మార్పులు సూచించడం జరుగుతుంది

**ముందున్న సవాళ్లు**

గ్రామీణ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం లోపం
ఏ ఐ సేవల ఖర్చు ఎక్కువగా ఉండడం
గ్రామాల్లో ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ లాంటి మౌలిక వసతుల కొరత
స్థానిక భాషల్లో ఏ ఐ సేవలు అందుబాటులో లేకపోవడం

కృత్రిమ మేధస్సు(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)అనేది కేవలం సాంకేతిక సాధనం మాత్రమే కాదు , రైతు కష్టానికి విలువను చేకూర్చే మార్గం. ఇది మట్టిని చూడగలిగే మెదడు, పంటను అంచనా వేయగలిగే దృష్టి మార్గం . కృత్రిమ మేధస్సు అనేది రైతుకు ప్రత్యామ్నాయం కాదు అది కేవలం రైతు కష్టాన్ని సులభతరం చేయడానికి తోడుగా నిలిచే ఒక సాధనం .ఏ ఐ ని భవిష్యత్తు ధాన్యాగారంగా భావించి రైతుకు చెరువులో ఉంచాలి అప్పుడే రైతు ఆర్థికంగా ఉన్నత స్థితిలోకి చేరుకోగలడు..
రైతు ఆర్థికాభివృద్ధే దేశాభివృద్ధికి ఆరంభం



**జి. అజయ్ కుమార్**
**వ్యవసాయ నిపుణులు**



## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- మడుపు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు
- ఉప్పరిగూడలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షుడు మడుపు వెంకటేష్ అన్నారు. మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారులతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. పేదల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. 10 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయంటే మళ్లీ ఇప్పుడే ఇండ్లు వస్తున్నాయని, అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమయ్యిందన్నారు. మాకు చాలా సంతోషంగా ఉంది, మాకు ఇల్లు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## గండి చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హయత్ నగర్ డిపో ఇంచార్జ్ కి వినతి

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**

గండి చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని హయత్ నగర్ డిపో ఇన్చార్జికి సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఎర్పుల నరసింహ మాట్లాడుతూ గండి చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని హయత్ నగర్ డిపో మేనేజర్ ను కలవడం కోసం రావడం జరిగిందని వారు అందుబాటులో లేకపోవడంతో హయత్ నగర్ డిపో ఇన్చార్జి వెంకటేశంకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. గండి చెరువు గ్రామానికి సరైన బస్సు సౌకర్యం లేక ఇతర గ్రామాలకు వెళ్లాలన్న బస్సులు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని కనీసం మా గ్రామానికి ఆటోలు కూడా రాకపోవడంతో అత్యవసర పరిస్థితి వస్తే అనేక ఇబ్బందులు పడుతూ బయట గ్రామాలకి ఫోన్ చేసి ఆటోలని తెప్పించుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో కరోనా కంటే ముందు ఉదయం రెండు సార్లు సాయంత్రం ఐదు గంటలకు ఒకటి, రాత్రికి చివరగా ఒక బస్సు వచ్చి గండిచేరువు గ్రామంలో ఉండేదని అన్నారు, గండి చెరువు గ్రామానికి అదనంగా ఇంకో బస్సు కావాలని గ్రామ ప్రజల కోరారు.వారి ఇబ్బందులను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీరామ్ మూర్తి, మల్యాద్రి గ్రామ మహిళలు భాగ్యలక్ష్మి,అనిత,అన్నపూర్ణ,రాణి,భార్గవి,బాలమ్మ, నస్రిన్, రాజేశ్వరి,అనురాధ, ఫుడ్ జాన్, పర్వీన్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## యువతతో పాటు వృద్ధులకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన

**విశాలభారతి,ఎల్కతుర్తి :**

అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గోపాల్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గురువారం నిర్వహించగా, యువతతో పాటు వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహద పడుతుందని, ప్రతి వయస్సు వారు దాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా నిపుణులు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ, యువత, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేకమైన యోగా ఆసనాలను పరిచయం చేయడంతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఈశ్వర్, ఫార్మసిస్టు రమేష్, ఎస్ ఎల్ ఓ సుదాకర్, కొమ్మిడి సంపత్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. అనంతరం సంపత్ రెడ్డి మాట్లాడుతూ, యోగా వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రామస్తులకు వివరణ ఇచ్చి, ప్రతిరోజూ కనీసం కొంతసేపు యోగాసనాలకు సమయం కేటాయించాలని సూచించారు.




## మంచి మనుషులుండగా మానవత్వం మెరుస్తుంది

- శరీర దానం – జీవనానికి నూతన వెలుగు
- నేత్ర,అవయవ,శరీర దానాలపై అవగాహన – 16 మంది దానానికి అంగీకారం

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర,అవయవ,శరీర, చర్మ దానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంగల రాంచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథులుగా సిహెచ్. దళపతి (ఉమ్మడి వరంగల్ జిల్లాల కోఆర్డినేటర్), జిల్లా అధ్యక్షుడు కె. శంకర్రావు పాల్గొని అవయవ దానాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులు చురుకుగా స్పందించారు.అవగాహనతో చైతన్యం పొందిన 16 మంది గ్రామస్థులు నేత్ర, శరీర దానానికి అంగీకారం తెలిపారు. శరీర దాతలుగా ముందుకు వచ్చిన వారిలో పెద్దపల్లి రాజయ్య, వెంకటమ్మ, మాడుగుల అశోక్, నేత్ర దాతలుగా అంగీకారం తెలిపిన వారిలో ఆదరి శ్రీనివాస్, రాగం రమేష్, పత్తిపాక వేణు, రావుల మోహన్ రెడ్డి, ఆదరి రమేష్, సల్పాల సురేందర్, మార్పు సంజీవ రెడ్డి, రాగుల తిరుపతి, నడిగోటి సుధాకర్, లక్కి రెడ్డి సదాశివ రెడ్డి, పున్నం రవీందర్, పులి కిరణ్, శిఖ రవీందర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ పత్తిపాక కొంరెల్లి, సిపిఐ రాష్ట్ర నాయకుడు ఆదరి శ్రీనివాస్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు దాతలకు అభినందనలు తెలిపారు. దాతలకు గుర్తింపు ఐ.డి కార్డులు, అభినందన పత్రాలు అందజేశారు. సమాజ హితం కోసం ఈ విధమైన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.



# మండల కళాకారుడు కనకం వెంకట్ నటించిన పొట్టేలు సినిమాకు గద్దర్ అవార్డు

- మండల ప్రజల నుంచి హర్షా తిరేక స్పందన

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

సామాజిక స్పృహ కలిగిన చిత్రంగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'పొట్టేలు' మూవీకి ప్రతిష్ఠాత్మక గద్దర్ అవార్డు లభించడంతో భీమదేవరపల్లి మండల ప్రజల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నటించిన స్థానిక యువకుడు కనకం వెంకట్ ప్రతిభకు ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ సినిమాలో ప్రజల సమస్యలను ఆవిష్కరించిన విధానం, తట్టేలా చూపిన కథన శైలి విమర్శకుల ప్రశంసలు అందుకోగా, గద్దర్ అవార్డు విజేతగా ఎంపిక కావడం గర్వకారణంగా మారింది. వెంకట్ వంటి సామాన్య గ్రామ యువకుడు ఈ స్థాయికి చేరుకోవడమే గాక ఆయన నటించిన సినిమాకు అవార్డు రావడం మండల ప్రజలకు గర్వకారణమైందని వారు తెలిపారు. వెంకట్ టీమ్‌ను అభినందిస్తూ మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కనకం వెంకట్ మాట్లాడుతూ, "ఇది నా జీవితంలో ఒక మైలురాయి. నా గ్రామం పేరు వెండితెర మీద మాత్రమే కాదు, అవార్డు వేదికల మీద కూడా వినిపించాలన్నది నా కల. ఈ సినిమా అవార్డు నన్ను, నా టీమ్‌ను మరింత బాధ్యతగా ముందుకు నడిపిస్తుంది. నన్ను చిన్ననాటి నుంచే ప్రోత్సహించిన మా కుటుంబానికి, గ్రామస్థులకు, గురువులకు ఈ గౌరవాన్ని అర్పిస్తున్నాను," అని హర్షం వ్యక్తం చేశారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి.

**తిరుమలగిరి, విశాలభారతి:**

తొండ గ్రామంలో గురువారం సాయంత్రం మూడు గంటల సమీపంలో భూతం భూతం బాచి,తండ్రి సత్తయ్య వయసు 28 సంవత్సరాలు. తన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ తో దున్నటానికి వెళ్తున్న క్రమంలో గిద్ద కుంట కట్ట నుండి ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసుకొని, విచారణ చేపట్టారు.



# ముగిసిన రిసెర్చ్ టెక్నిక్స్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

**విశాల భారతి, ఓయూ:**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ టి.నవనీత్ రావు సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (PTNR CFRD) ఆధ్వర్యంలో, హైదరాబాద్ క్లింటెక్ అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో వారం రోజులుగా నిర్వహిస్తున్న "రిసెర్చ్ టెక్నిక్స్" ఇంటర్న్‌షిప్ కార్యక్రమం గురువారం ముగిసింది.పరిశోధన పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఆధునిక శాస్త్రీయ పరికరాలపై అనుభవాన్ని కల్పిస్తూ, తాజా పరిశోధనా పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా నిర్వహించబడిందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఆరో సంచికగా నిర్వహించబడినది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన వివిధ విద్యా విభాగాలనుంచి 40 కుపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఇంటర్న్‌షిప్‌లో నిపుణుల ఉపన్యాసాలు, ల్యాబ్ డెమోన్స్ట్రేషన్లు, ఐసియంఆర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సందర్శన భాగంగా సందర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ ఓటిబీఐ డైరెక్టర్ ప్రొ. ఈ. విద్యాసాగర్, విద్యార్థులు పరిశ్రమఅకాడమిక్ మేళవింపును సాధించేందుకు పరిజ్ఞానం పొందాలని, తమ కెరీర్‌లో ముందడుగు వేసేందుకు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పి టి ఎన్ ఆర్, సి ఎఫ్ ఆర్డీ ప్రొఫెసర్ బి. సందీప్త, డైరెక్టర్,ప్రొ. సందీప్త బూర్గుల కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ, నాణ్యమైన శిక్షణలను విద్యార్థులు, అధ్యాపకులకు అందించేందుకు కేంద్రం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమ సమన్వయకర్తలు ప్రొఫెసర్ మంజుల భనూరి, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి, మరియు డాక్టర్ హమీదా బీ, మైక్రోబయాలజీ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్, విద్యార్థుల్లో శాస్త్రీయ అధ్యయనంపై అభిరుచి పెంపొందించేందుకు ఈ తరహా కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ మరియు హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (HCDC) కోఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి, విద్యార్థులు తమ బలాబలాలను తెలుసుకొని, నిరంతర అభ్యాసంతో పరిశోధనలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.





# రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 1 సిపిఐ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన యేశాల నరసింహ

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 1 సిపిఐ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన యేశాల నరసింహ గురువారం రవి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్1 లో జరిగిన సిపిఐ పార్టీ సమావేశంలో మూడవసారి ఏకగ్రీవంగా శాఖ కార్యదర్శిగా యేశాల నరసింహ తో పాటుగా సహాయ కార్యదర్శులుగా దండుగల మాసయ్య, కలమంద కాశిం తో సహా 16 మంది కమిటీ సభ్యులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా ఎఐటియుసి నాయకులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, సిపిఐ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# వరుస ప్రమాదాల భారీ నుండి ప్రజలను కాపాడండి

- బీ.సీ ఆజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్
- రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతూ అధికారులకు విజ్ఞప్తి
- ఇట్టి ప్రమాదాల పై విశాల భారతి తెలుగు దినపత్రికలో " ఇటీవలే ప్రత్యేక కథనం ప్రచురితమైంది
- దీంతో సమస్యను పరిష్కారించాలని కోరుతూ పలువురు వినతులు

**హుజూరాబాద్,విశాలభారతి:**

హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ అజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఏసిపి మాధవి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య లకు వినతి పత్రం అందజేశారు.ఈ అనంతరం వారు మాట్లాడుతూ....హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.ఈ రోడ్డు ప్రమాదంలో కొందరు గాయలపాలవుతున్నారు.మరికొందరు మృత్యువాత చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే ఇట్టి సమస్య పై " విశాల భారతి తెలుగు దినపత్రిక " వారు ప్రత్యేక కథనాన్ని ప్రచురించారని తెలిపారు. హుజూరాబాద్

చౌరస్తాలో ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి మరణించిన సంగతి అందరినీ కలచివేసిందని ఇలాంటి సంఘటనలు హుజూరాబాద్ గతంలో చాలా చోట్ల జరిగాయన్నారు. హుజూరాబాద్ చౌరస్తా లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, పలు చోట్ల స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, సిసి కెమెరా లు అమర్చాలని కోరారు.బస్టాండ్ ప్రాంగణంలో ఆటోలు,టూ వీలర్ వెహికిల్స్ పార్కింగ్ స్థలంలో కాకుండా రోడ్డు పైనే ఉండడంతో బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, దీంతో ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులు తగు చర్యలు తీసుకోని ప్రమాదాలను నివారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సంఘం సత్యనారాయణ, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్,జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి మల్లేష్ గౌడ్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకటేశ్వర్లు,నిమ్మల ఇస్మాయినా, నాయి బ్రాహ్మణ డైరెక్టర్ నడిగోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హిందూ దేవాలయాలపై దాడులు చేస్తే సహించం

- ఓదెల మండలం పోత్కపల్లి లో హిందూ బంధువుల ఆధ్వర్యంలో రాస్తారోకో,ధర్నా
- పోతులింగేశ్వరా స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని డిమాండ్

**ఓదెల,విశాలభారతి:**



ఓదెల మండల పోత్కపల్లి గ్రామంలో పోత్కపల్లిలో రైల్వే గేట్ దగ్గర లో పోచమ్మ గుడి ముందు ఉన్న పోతులింగేశ్వరా స్వామి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో ధ్వంసం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని ఓదెల మండలం హిందూ బంధువుల ఆధ్వర్యంలో పొత్కపల్లి రైల్వే గేట్ వద్ద రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా ఓదెల మండల కేంద్రంలో హిందూ దేవాలయాల పైన గుర్తు తెలియని వ్యక్తులు దాడులు చేస్తున్నారని సరిగ్గా రెండు నెలల క్రిందట కోమిరే గ్రామం లో కూడా గుర్తు తెలియని వ్యక్తులు పోచమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగిందని కేవలం హిందూ దేవాలయాలే టార్గెట్ చేసి దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హిందూ సమాజం మొత్తం దీనిని ముక్తా కంఠంతో ఖండిస్తున్నామని, మన ధర్మాన్ని మన దేవాలయాలను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని హిందూ ధర్మం జోలికి గాని హిందూ దేవాలయాల జోలికి గాని వస్తే ఎవర్ని వదిలే ప్రసక్తి లేదని భవిష్యత్తులో మళ్ళీ ఇలా దేవాలయల పైన దాడి చేస్తే త్రీవపరిణామాల్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులు చేస్తున్నటువంటి వ్యక్తులను వెంటనే పట్టుకొని శిక్షించాలని స్థానిక పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు దాత రాకేష్ పటేల్, తీర్థలా కుమార్, పుల్లూరి పృథ్వి రాజ్, రానీల్ రావు, పులి కొమురయ్య,రాంనేని రాజేందర్, రాచర్ల అశోక్, శతల కుమార్, మేడదుల రాజు, సత్యనారాయణ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏసిపి మాధవికి ఘన సన్మానం

**హుజూరాబాద్, విశాలభారతి:**

హుజూరాబాద్ లో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఏసిపి మాధవిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రెటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ మాధవి హుజూరాబాద్ సిఐగా పనిచేస్తున్న సమయంలో కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందారని అన్నారు. సామజిక సేవ కార్యక్రమంలో పాల్గొంటూ శాంతిభద్రతలను పకడ్బందీగా అమలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి సేవలను గుర్తుచేస్తూ శాలువాతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, కూరపాటి రామచంద్రం,ఇప్పకాయల సాగర్, అధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న మాజీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి రిటైర్డ్ ఐఎఎస్

**కరీంనగర్ బ్యూరో,విశాలభారతి:**

వేములవాడ రాజన్నను మాజీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి రిటైర్డ్ ఐఎఎస్, దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణమండపములో అర్చకులు ఆశీర్వదించగా రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట వేములవాడ ఎమ్మార్వో విజయ్ ప్రకాష్ రావు, ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంపై ఆ ప్రచారం నమ్మొద్దు

- వేములవాడ దేవస్థాన ఈవో వినోద్

**కరీంనగర్ బ్యూరో, విశాలభారతి:**

వేములవాడశ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఈవో వినోద్ గురువారం మీడియాకి తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం మూసివేత పై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయన్నారు భక్తులెవరూ ఈ వార్తలను నమ్మవద్దని,సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని ఆలయ ఈవో వినోద్ కోరారు.వేములవాడ రాజన్న ఆలయం



గురించి ఎలాంటి సమాచారం అయినా అఫీషియల్ గా దేవాదాయ శాఖ నుంచి కానీ ఆలయ అధికారుల నుంచి వచ్చే సమాచారాన్ని భక్తులు విశ్వసించాలని,ఎవరు కూడా సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను విశ్వసించవద్దన్నారు.



# ముగిసిన వీరభద్ర స్వామి దేవస్థానం భూముల కౌలు వేలం పాటలు

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆలయ భూముల కౌలు వేలం పాటలు సజావుగా నిర్వహించబడ్డాయి. సర్వే నెంబర్ వారీగా పలువురు భూముల కౌలు హక్కులు పొందారు. సర్వే నెం. 95 - గుర్రాల స్వప్న రూ. 7,500కు కౌలు, సర్వే నెం. 28, 29 - మంగ రవీందర్ రూ. 18,000కు కౌలు, సర్వే నెం. 12/2 - సిద్ధమల్ల వీరయ్య రూ. 9,500కు కౌలు, సర్వే నెం. 97 - మంగ రవీందర్ రూ. 8,500కు కౌలు, సర్వే నెం. 40 - కొత్తపల్లి రవీందర్ రూ. 3,500కు కౌలు, సర్వే నెం. 39 - జినికిరి శ్రీకాంత్ రూ. 6,200కు కౌలు పొందారు. ఈ వేలం పాటలను పర్యవేక్షణ అధికారి కట్కూరి వెంకటయ్య పర్యవేక్షించారు. కార్యక్రమంలో అర్చకులు, దేవస్థాన సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వేలం పాటలు సజావుగా పూర్తయ్యాయని కార్యనిర్వాహణ అధికారి పి. కిషన్ రావు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
30.05.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharati.com



### విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



తిరుమలగిరి, విశాలభారతి:

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఆవు విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. రోజు మాదిరిగానే బుడిగ పిచ్చయ్య రైతు తనకు ఉన్న రెండు ఆవులను బావి వద్దకు తీసుకువెళ్లాడు. అందులో ఒక ఆవు మేతమేసుకుంటూ అదే గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య బావి వద్ద ఉన్న ట్రాన్స్ఫారం తీగలు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు బుడిగి పిచ్చయ్య లబోదిబోమంటూ ఎద్చుకుంటూ, ఆవు ఖరీదు లక్ష రూపాయలు ఉంటదని, ప్రభుత్వం స్పందించి నాకు తగిన సహాయం చేయాలని వేడుకున్నాడు.

# విద్యుత్ దీపాలను ప్రారంభించిన కార్పొరేటర్ సింధు





పటాన్ చెరు,విశాలభారతి

భారతి నగర్ డివిజన్ పరిధిలో ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా ఈఎస్ఐ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం డివిజన్ పరిధిలో ఎంతమలోజీ సిబ్బందితో కలిసి మస్కిటో ఫాగింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాత్రి సమయంలో వాహనదారులు ఇబ్బంది పడడంతో పాటు చెత్త వేస్తున్నారని తెలిసి ఈఎస్ఐ ఆసుపత్రి నుండి భేల్ ఎంఎంటిఎస్ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కాలనీలో దశలవారీగా ఫాగింగ్ చేయాలని, ముఖ్యంగా మురికి వాడల్లో కాలువలు, కుంటలు, నాలాల్లో దోమలు వృద్ధి చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ జిహెచ్ఎంసి డిఈ లక్ష్మి ప్రియ, ఎంటమాలోజీ ఏఈ తిరుపతి, సూపర్వైజర్ ఇజాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, మైనార్టీ సర్కిల్ సెక్రటరీ గౌస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్, జైపాల్, జాకీర్, ఆనంద్, వెంకట్ రెడ్డి, చంద్రమోహన్, రామకృష్ణ, మ్యాక్ సొసైటీ జనరల్ సెక్రెటరీ నందగోపాల్, డైరెక్టర్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట ఆర్య వైశ్య మహాసభ
# ఉపాధ్యక్షులు గా మహంకాళి ప్రణీత్

సూర్యాపేట,విశాలభారతి:

సూర్యాపేట ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గా సూర్యాపేట కు చెందిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు మహంకాళి ప్రణీత్ నియమించబడ్డారు .ఈ మేరకు గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్య వైశ్య మహాసభ సంఘం కార్యాలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహంకాళి ప్రణీత్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గానికి, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు బండారు రాజా, జిల్లా నాయకులు నూనే నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీతారామచంద్ర స్వామి వారి మాస కల్యాణం



సూర్యాపేట,విశాలభారతి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో నేడు శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణం నిర్వహిస్తున్నట్లు మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పుట్టిన నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకముతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం నిర్వహించబడుననీ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నీ దర్శించుకుని తరించాలన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

పటాన్ చెరు,విశాలభారతి

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామం ఇషా బ్లూమ్స్ కాలనీలో 15 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, మాజీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## చట్ట విరుద్ధంగా కొనసాగుతున్న
# గోవద శాలను మూసివేయాలి

- మెదక్ జిల్లా విశ్వహిందూ పరిషత్ డిమాండ్
- తహసిల్దార్లు, సీఐకు వినతి పత్రం

పటాన్ చెరు,విశాలభారతి

రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా కొనసాగుతున్న గోవధశాలను తక్షణ మూసివేయాలని మెదక్ జిల్లా విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. గోరక్ష చట్టాలను అమలు చేయాలని, గుర్తింపు పొందిన గోశాలకు నిధులు కేటాయించాలని కోరుతూ మెదక్ జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం, అమీన్ పూర్, పటాన్ చెరు తహసిల్దార్లకు, అమీన్ పూర్ సీఐకి వినతి పత్రం అందజేశారు. జిల్లా కార్యకారిణి ఆర్. వి.ఎస్ రవి, ప్రఖండ కార్యకారిణి రామచంద్రుడు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీ జగన్ రెడ్డి,అమీన్ పూర్ బిజెపి నాయకులు కొండా లక్ష్మణ్ గుప్తా, బుచ్చిరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రణాళిక బద్ధంగా కాలనీల అభివృద్ధి

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- సీసీ రోడ్లు పనులు, షటిల్ కోర్టు ప్రారంభం
- పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రాపురం,విశాలభారతి:

నియోజకవర్గంలోని కాలనీలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధికి చేస్తున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో 93 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల పనులు, సుమారు 23.50 లక్షలతో సిడీపి నిధులతో నిర్మించిన షెటిల్ కోర్టును ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డితో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చస్తున్నట్టు చెప్పారు. మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు.సిసి రోడ్ల నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలతో పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ఎమ్మెల్యే సూచించారు. సి పార్కు విధిలో డ్రైనేజ్ సమస్య పరిష్కారం కోసం జలమండలి అధికారులతో మాట్లాడి సుమారు 10 లక్షలు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కోసం కృషి చేస్తున్నట్టు చెప్పారు. భారతి నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మత్తులో యువతరం చిత్తు

- తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి పెట్టాలి
- యువత క్రీడలపై, ఉద్యోగాలపై మక్కువ చూపాలి
- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరం సహకరిద్దాం



ఇబ్రహీంపట్నం,విశాలభారతి :

భారతదేశానికి పెద్ద మానవ వనరు యువత . దేశ జనాభాలో 27 శాతం ఉన్న యువకుల్ని డ్రగ్స్ అనే మహమ్మారి పట్టి పీడిస్తుంది. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తున్న అది సవాల్ గా మారింది. పల్లె నుండి పట్టణం వరకు డ్రగ్స్ సరఫరా అక్రమంగా జరుగుతుంది. డ్రగ్స్ కు బానిసలై యువత తమ శక్తి సామర్థ్యాలను బలహీనంగా మార్చుకుంటున్నారు. చదువుకోవాల్సిన విద్యార్థులు గంజాయి కోరల్లో చిక్కుతున్నారు. పుస్తకాలు ఉండాల్సిన వారి బ్యాగుల్లో మాదక ద్రవ్యాలు దర్శనమిస్తున్నాయి. డిగ్రీలు పూర్తి చేయకముందే డ్రగ్స్ కు బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. ఉద్యోగాలు చేయాల్సిన వయసులో మత్తు అనే ఊబిలో కూరుకు పోతున్నారు. ఇదేంటని అడిగిన తల్లిదండ్రులపై దాడులు చేసే పశు ప్రవర్తనలకు దిగజారి పోతున్నారు. ప్రశ్నించిన బంధువులు, స్నేహితులపై పగ పెంచుకుంటున్నారు. గంజాయి సేవించేందుకు డబ్బులు లేక దొంగతనాలకు పాల్పడుతున్నారు. మత్తుకు బానిసై ముఠాగా ఏర్పడి విక్రయాలు సైతం జరుపుతున్నారు. అదే మత్తులో హత్యలు, అత్యాచారాల వంటి ఆరాచకాలు ఎన్నో , డ్రగ్స్ను అరికట్టేదెలా? యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సీనియర్ జర్నలిస్ట్ గుండెమోని శివకుమార్ అన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అన్నారు. యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపీ ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారి, నేర ప్రవృత్తి వైపు దారి తీస్తుందన్న విషయం ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ట్రోల్ ఫ్రీ నెంబర్ 14446 కు సమాచారం ఇవ్వాలన్నారు.



ఘటన స్థలంలో మృతి చెందిన కార్మికుడు వీకేందర్.

## నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి
# కిందపడి కార్మికుడు మృతి

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన..



నిర్మాణంలో ఉన్న అక్రమ భవనం.

శేరిలింగంపల్లి,విశాలభారతి:

నిర్మాణంలో ఉన్న ఓ భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ లోని మదీనగూడలో అంకుర హాస్పిటల్ పక్కన ప్లాట్ నం 9 లో నిర్మాణంలో ఉన్న భవనంలో చత్తీస్ ఘడ్ కు చెందిన వికేందర్ రాజ్ ఖాండే (21) కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం ప్రమాదవశాత్తు భవనం నాలుగు అంతస్తు నుండి వికేందర్ అకస్మాత్తుగా కింద పడిపోయాడు. దీంతో వికేందర్ తలకు ఇతర భాగాలకు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన విషయం తెలుసుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీత రామాంజనేయ స్వామి దేవాలయంలో చోరీ



ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

యాచారం మండలంలోని నజ్దిక్ సింగారం గ్రామంలోని సీత రామాంజనేయ స్వామి దేవాలయంలో దొంగతనం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంజనేయ, సీతారాముల దేవాలయంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు అమ్మవారి ఆభరణాలు బంగారు కమ్మలు, హుండీల లోని సుమారుగా రూ. లక్ష వరకు నగదును దోచుకెళ్ళారన్నారు. తెల్లవారుజామున గమనించిన గ్రామస్తులు యాచారం పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేపట్టారని పోలీసులు తెలిపారు.

## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి


- పోలీసు తనిఖీలు ప్రజల రక్షణ కోసం.
- జరిమానాలు శిక్ష కాదు, రోడ్డు భద్రత నియమాలు పాటించడం కోసమే.
- కె.నరసింహ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా.

సూర్యాపేట,విశాలభారతి:

ప్రజల రక్షణ, భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేస్తున్నామని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో వాహనదారులు రహదారి భద్రత జాగ్రత్తలు పాటించాలని,ముందస్తు జాగ్రత్తల వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యాన్ని చేరుతారని అన్నారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించి వాహనాల నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తూ జరిమానా విధిస్తున్నామని, ఈ జరిమానా అనేది మార్పు కోసమే అని ఎస్పీ తెలిపారు. ఒకరి తప్పు, నిర్లక్ష్యం వల్ల మరొకరు రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నారని, కావున ప్రతిఒక్కరూ రోడ్లపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ఐదు నెలల కాలంలో నిభంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న 1,25,000 వాహనాలపై జరిమానా విధించామని, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 6500 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## రజనీకాంత్ రేంజ్ ఎంతో తెలుసా?

సూపర్ స్టార్ రజనీకాంత్ పారితోషికం రేంజ్ గురించి అభిమానుల్లో చాలా చర్చ సాగుతోంది. ఆయన ఒక్కో చిత్రానికి 300 కోట్ల పారితోషికం అందుకుంటున్నారని ప్రచారమైంది. అయితే అతడు 'కూలీ' చిత్రానికి ఎంత మొత్తం అందుకుంటున్నారు? అంటే.. దీనికి జవాబు దొరికింది. రజనీ ముందస్తుగా అందుకుంటున్న పారితోషికం రేంజ్ 150 కోట్లు. ఆపై సినిమా థియేటర్లలో విడుదలై, బాగా ఆడితే లాభాల నుంచి వాటా అందుతుంది. జైలర్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది గనుక లాభాల నుంచి వాటా అందుకున్నారు. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన కూలీకి ఇండస్ట్రీలో బజ్ ఒక రేంజులో ఉంది. ఈ చిత్రంలో రజనీతో పాటు నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్ లాంటి క్రేజీ స్టార్లు నటించడం కూడా బిజినెస్ రేంజ్ పెరగడానికి కారణమైంది.ఇప్పటికే ఓటీటీ, శాటిలైట్, మ్యూజిక్ రైట్స్ రూపంలో ఈ సినిమా నిర్మాతలు భారీగా ఆర్జించారు. ఆగస్టులో రిలీజ్ కి రానున్న కూలీ కోసం లోకేష్ చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే కనగరాజ్ 'కూలీ' కోసం రూ. 50 కోట్ల పారితోషికం అందుకున్నారని తెలుస్తోంది. రజనీ, లోకేష్ ఇద్దరికీ ఆల్ టైమ్ బెస్ట్ పారితోషికలు అందాయి. ఇక ఈ సినిమా కోసం రజనీ-లోకేష్ పారితోషికాలు కలుపుకుంటే 200 కోట్లు కాగా, మరో 150 కోట్లు సినిమా మేకింగ్ కోసం కేటాయించిన బడ్జెట్. మరో 25 కోట్లు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. ఓవరాల్ గా కూలీ సినిమా కోసం సన్ పిక్చర్స్ సంస్థ దాదాపు 375 కోట్ల బడ్జెట్ ని పెడుతోంది. 'కూలీ' డిజిటల్ రైట్స్ -130 కోట్లు, శాటిలైట్-90 కోట్లు, మ్యూజిక్ రైట్స్ -20 కోట్లు పలికాయి. 240 కోట్లు నాన్ థియేట్రికల్ రూపంలో దక్కింది. అయితే థియేట్రికల్ గా 150 కోట్లు వసూలు చేస్తే ఈ సినిమా సురక్షిత స్థానానికి చేరుకున్నట్టు. 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదలవుతోంది.



## శ్రీయ కంబ్యాక్ ఇస్తోలా ఉందే..?

సౌత్ స్టార్ హీరోయిన్స్ లో ఒకరైన శ్రీయ శరణ్ మొన్నటిదాకా వరుస సినిమాల్లో రాణించారు. ఎలాంటి పాత్ర అయినా సరే శ్రీయ చేయగలదు అనిపించుకుంది. సినిమాలో కీలక పాత్ర అది ఎంత తక్కువ నిడివి ఉన్నా సరే చేసే హీరోయిన్ గా శ్రీయ శరణ్ క్రేజ్ తెచ్చుకుంది. ఐతే పెళ్లి తర్వాత కాస్త దూకుడు తగ్గినా తన కోసం వచ్చిన ఏ అవకాశాన్ని వదిలి పెట్టదు శ్రీయ శరణ్. అమ్మడు ఈమధ్య తెర మీద కనిపించడం మానేసింది. సౌత్ లో ఛాన్స్ లు తగ్గగా హిందీలో ఛాన్స్ లు అందుకుంటుంది. 2022 లో RRR లో అజయ్ దేవగన్ పక్కన చేసిన శ్రీయ అదే ఇయర్ లో బాలీవుడ్ లో తడ్క, దృశ్యం 2 సినిమాల్లో నటించింది. ఆ తర్వాత కన్నడలో ఉపేంద్ర తో చేసిన కబ్జా సినిమాలో నటించింది అమ్మడు. అదే ఏడాది మ్యూజిక్ స్కూల్ అంటూ మరో హిందీ సినిమా చేసింది. ఐతే ఇవేవి అమ్మడికి మళ్లీ అవకాశాలు తెచ్చి పెట్టలేదు. ఐతే రీసెంట్ గా సూర్య రెట్రో సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది శ్రీయ శరణ్. అది కూడా అంత క్లిక్ అవ్వలేదు. ఐతే శ్రీయ శరణ్ తాజాగా తేజ Qతెలుస్తుంది. తేజా సజ్జా మిరాయ్ లేటెస్ట్ టీజర్ చూసి ఆడియన్స్ అవాక్కవుతున్నారు. హాలీవుడ్ సినిమా రేంజ్ విజువల్స్ తో అదరగొట్టారని చెప్పొచ్చు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్షన్ లో తెరకెక్కుతున్న మిరాయ్ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రెస్టీజియస్ గా నిర్మిస్తుంది. ఐతే ఈ సినిమా టీజర్ లో శ్రీయ శరణ్ కనిపించింది.టీజర్ లో ఆమెను ఉంచారంటే కచ్చితంగా ఆమెది ఇంపార్టెంట్ రోల్ అనే తెలుస్తుంది. తేజా సజ్జా లీడ్ రోల్ లో నటిస్తున్న ఈ సినిమాలో మంచు మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు. టీజర్ లో విజువల్స్ అదుర్స్ అనిపించగా సినిమా సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఉందనిపిస్తుంది. హనుమాన్ సినిమా తర్వాత తేజా సజ్జా పాన్ ఇండియా లెవెల్ లో చేయబోతున్న సినిమా మిరాయ్. ఈగల్ తో అంచనాలను అందుకోలేకపోయిన కార్తీక్ ఘట్టమనేని ఈసారి మిరాయ్ తో సత్తా చాటనున్నాడు. మిరాయ్ సినిమాను సెప్టెంబర్ 5న రిలీజ్ లాక్ చేశారు. తేజా సజ్జా, మంచు మనోజ్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆడియన్స్ కి అదిరిపోయే ట్రీట్ ఇచ్చేలా ఉంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.